బస్ భవన్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న సీపీఐఎంఎల్ మాస్‌లైన్ నాయకులు, కార్యకర్తలు



ఆర్టీసీ బస్సులు పెంచాలి



ఆర్టీసీ ఈడీ మునిశేఖర్‌కు వినతిపత్రం అందజేస్తున్న మాస్‌లైన్ ప్రతినిధి బృందం

ముషీరాబాద్: ప్రయాణికులకు అనుగుణంగా ఆర్టీసీ బస్సులు పెంచాలని ఇటీవల రద్దు చేసిన మూడు వేల బస్సులను వెంటనే పునరుద్ధరించాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ డిమాండ్ చేసింది. ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని బస్ భవన్ ఎదుట బుధవారం వారు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాస్‌లైన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కె.రమా, చంద్రన్న, చంద్ర అరుణ, ఎస్ఎల్ పద్మ, ఆవుల అశోక్, హన్మేష్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం హర్షణీయమని అన్నారు. అయితే ఇటీవల మూడు వేల ఆర్టీసీ బస్సులను తగ్గించారని అన్నారు. కొత్తవి మంజూరు చేయలేదని దీని వల్ల మహిళలు, పురుషుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొందని పేర్కొన్నారు. మహిళలను అవమానకరంగా చూస్తున్నారని తెలిపారు. వెంటనే బస్సుల సంఖ్యను పెంచాలని కోరారు. ఉచిత ప్రయాణం వల్ల ఆర్టీసీ ఆక్యుపెన్సీ పెరిగిందని సిబ్బందిని కూడా నియమించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మునిశేఖర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కె.సూర్యం, స్వరూప, కే.ఎస్.ప్రదీప్, అజయ్, రామకృష్ణ, ఆజాద్, శిరోమణి, ప్రవీణ్, వెంకటేష్, రాజన్న, లక్ష్మీబాయి, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

మాకు న్యాయం చేయండి

- రసాబాసగా మారిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల తాళాల పంపిణీ
- సంబంధిత అధికారులను అడ్డుకున్న బస్తీవాసులు
- న్యాయం జరిగే తాళాలు ఇవ్వొద్దని డిమాండ్

కవాడిగూడ: డివిజన్ పరిధిలోని లాల్ బహదూర్ శాస్త్రీనగర్ (ఎల్‌బీనగర్)లో బస్తీవాసులకు కేటాయించిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల తాళాల పంపిణీ రసాబాసగా మారింది. ఎంతో కాలంగా నివాసం ఉంటున్న వారికి కాకుండా స్థానికేతరులకు పట్టాలు ఇచ్చి తమకు అన్యాయం చేశారని బస్తీవాసులు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఇంటి తాళాల పంపిణీ కార్యక్రమాన్ని వారు అడ్డుకున్నారు. తమకు న్యాయం జరిగిన తర్వాతే తాళాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

మొదటి లిస్టులో పేర్లు.. ఫైనల్ లిస్టులో మార్పు..!



మొదటి లిస్టును చూపుతున్న లాల్‌బహదూర్ శాస్త్రీనగర్ బస్తీవాసులు

మాకు న్యాయం చేసిన తర్వాతే..

కొన్నేళ్లుగా ఎల్‌బీనగర్ బస్తీలో నివాసం ఉంటున్న వారికి గత ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇళ్లను నిర్మించి ఇచ్చింది. ఇటీవల హైదరాబాద్ జిల్లా కలెక్టర్ సమక్షంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, స్థానిక కార్పొరేటర్ జి. రచనశ్రీ చేతుల మీదుగా పట్టాల పంపిణీ చేశారు. ఈ మేరకు లబ్ధిదారులకు ఇళ్ల తాళాలు అందజేయడానికి బుధవారం అధికారులు వచ్చారు. ఇళ్లు రాని వారు బస్తీవాసులతో కలిసి అధికారులను అడ్డుకున్నారు. దీంతో అక్కడ ఉద్రిక్తత నెలకొనడంతో గాంధీనగర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. అక్కడి నుంచి తాళాల పంపిణీ చేసే అధికారులు, సిబ్బందిని తరలించడంతో గొడవ సద్దుమనిగింది.

బస్తీ పెద్దలు, అధికారులు అన్యాయం చేశారు..

ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ... రెవెన్యూ అధికారులు మొదటి సారి ప్రకటించిన లిస్టులో తమ పేర్లు ఉన్నాయని పేర్కొన్నారు. ఫైనల్ లిస్టులో తమ పేర్ల స్థానంలో స్థానికేతరుల పేర్లను చేర్చి తమకు ఇళ్లను కేటాయించకుండా అన్యాయం చేశారన్నారు. బస్తీ పెద్దలు, రెవెన్యూ అధికారులు కుమ్మక్కై తీవ్ర అన్యాయం చేశారని వారు కన్నీటి పర్యంతమయ్యారు.

ఆరు కుటుంబాలకు పట్టాలు ఇవ్వకుండా మోసం

ఎల్‌బీనగర్ బస్తీలో మొత్తం 27 కుటుంబాలు నివాసం ఉండేవారన్నారు. వారికోసం ప్రభుత్వం 40 డబుల్ బెడ్‌రూంలను నిర్మించిందని తెలిపారు. అందులో ప్రతి ఒక్కరికి న్యాయం చేసే విధంగా 37మంది లబ్ధిదారులకు ఇటీవల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పట్టాలను పంపిణీ చేశారన్నారు. బస్తీ పెద్దలు, రెవెన్యూ అధికారులు కుమ్మక్కై బస్తీలో మొదటి నుంచి నివాసం ఉన్న ఆరు కుటుంబాలకు పట్టాలు ఇవ్వకుండా మోసం చేశారని ఆరోపించారు. ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు జోక్యం చేసుకొని తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.



ఆందోళన చేస్తున్న ఎల్‌బీనగర్ బస్తీవాసులు

రేషన్ షాపుల్లో సోషల్ ఆడిట్



నింబోలిఅడ్డలోని రేషన్ షాపులో సోషల్ ఆడిట్ చేస్తున్న కార్పొరేటర్, ఏఎస్ఓ

కాచిగూడ: నింబోలిఅడ్డలోని రేషన్ షాపుల్లో కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్‌యాదవ్, ఏఎస్ఓ పుష్పలత, అధికారులు, స్థానిక నేతలు బుధవారం సోషల్ ఆడిట్ నిర్వహించారు. రేషన్ షాపుల ద్వారా ప్రజలకు అందుతున్న సరుకుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రేషన్ సరుకులు, బియ్యం బ్లాక్ మార్కెట్‌కు తరలకుండా ప్రజలు చూడాలని సూచించారు. ఎవైనా సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రేషన్ ఇన్‌స్పెక్టర్లు రోహిత్, శ్రీనివాసరావు, కిషోర్, బీజేపీ నేతలు బి.భీమ్‌రాజ్, ఎస్.రవియాదవ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ముషీరాబాద్ రోడ్డును ఆధునీకరించాలి



తవ్వి వదిలేసిన రోడ్డును పరిశీలిస్తున్న వి.శ్రీనివాస్‌రెడ్డి, ఏఈ మురళీ

ముషీరాబాద్: ముషీరాబాద్ డివిజన్‌లోని నందు మటన్ షాపు వీధిలో అధ్వానంగా మారిన రోడ్డును వెంటనే ఆధునీకరించాలని మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి జీహెచ్‌ఎంసీ అధికారులను డిమాండ్ చేశారు. బుధవారం ముషీరాబాద్ డివిజన్‌లోని నందు మటన్‌షాపు వీధి నుంచి బాపూజీనగర్ వరకు ఉన్న రోడ్డును అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ వీధిలో ఏడాది క్రితం డ్రైనేజీ, మంచినీటి పైపులైన్‌ల నిర్మాణ పనులు చేపట్టి రోడ్డు వేయకుండా అలాగే వదిలేశారని ఆరోపించారు. స్థానిక ప్రజలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. వెంటనే అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్తీక్‌యాదవ్, సాయి, అజ్జు, సిరిగిరి శ్యామ్, జీహెచ్‌ఎంసీ ఏఈ మురళీ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ ఆకాంక్షల ప్రతిరూపమే తెలంగాణ తల్లి

టీపీసీసీ కార్యదర్శి జీఎన్ కేశవ్

ముషీరాబాద్: ఉద్యమ ఆకాంక్షల ప్రతిరూపమే తెలంగాణ తల్లి అని.. ఆ తెలంగాణ తల్లినే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సెక్రటేరియేట్ ఆవరణలో ఆవిష్కరించారని టీపీసీసీ కార్యదర్శి జి.ఎన్.కేశవ్ తెలిపారు. బుధవారం అడిక్‌మెట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంపైన ప్రేమ ఉంటే పార్టీ పేరును టీఆర్‌ఎస్ నుంచి బీఆర్‌ఎస్‌కు మార్చడం ఎందుకని ప్రశ్నించారు. తెలంగాణ తల్లి కోట్లాది మంది ప్రజల భావోద్వేగానికి నిదర్శనమని పేర్కొన్నారు. అకస్మాత్తుగానే తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణపై బీఆర్‌ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్‌కు తెలంగాణ పట్ల చిత్తశుద్ధి ఉంటే తమ పదేళ్ల పాలనలో అధికారికంగా తెలంగాణ తల్లిని ఎందుకు ప్రతిష్ఠించలేదని ప్రశ్నించారు. సబ్బండ వర్గాలకు ప్రతిబింబంగా తెలంగాణ తల్లి విగ్రహానికి కాంగ్రెస్ ప్రభుత్వం రూపకల్పన చేసిందని అధికార దర్పంతో కాకుండా మన తల్లిలా విగ్రహం ఉందని రాచరికపు సంస్కృతికి వీడనాడాలన్నది కాంగ్రెస్ సిద్ధాంతమని తెలిపారు. కొంత మందికే పరిమితమైన బతుకమ్మ పండుగను మొత్తం ప్రజలకు ఎలా అంటగడతారని నిలదీశారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని రాజకీయ అవసరాల కోసం వాడుకోవడం బీఆర్‌ఎస్ నాయకులకు సరికాదని హితవుపలికారు.

ముషీరాబాద్ సెట్విన్ ఇన్‌చార్జిగా బీవీ సత్యవతి



ముషీరాబాద్: ముషీరాబాద్ సెట్విన్ ఇన్‌చార్జిగా బీవీ సత్యవతి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా బుధవారం ఇందిరానగర్‌లోని సెట్విన్ కేంద్రంలో ఆమె విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. చదువు మధ్యలోనే ఆపేసిన వారికి ల్యాప్‌టాప్ సర్వీస్, ఎంఎస్ ఆఫీస్, డీటీపీ, అకౌంటింగ్ ప్యాకేజ్, కంప్యూటర్ హార్డ్‌వేర్, ఎలక్ట్రీషియన్, స్పోకెన్ ఇంగ్లిష్, రీఫ్రిజిరేషన్, ఎయిర్ కండిషన్, మొబైల్ సర్వీసింగ్, సీసీటీవీ ఇన్‌స్టాలేషన్, సర్వీసింగ్‌లో మూడు నెలల నుంచి 6 నెలలలోపు శిక్షణ ఇస్తామని తెలిపారు. ఆసక్తిగల వారు తమ కార్యాలయంలో దరఖాస్తులను అందజేయాలన్నారు. ఇతర వివరాలకు ఫోన్ నం.88017 09595లో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం



సీఎం కప్ ప్రారంభోత్సవంలో అంబర్‌పేట తహసీల్దార్, కార్పొరేటర్

అంబర్‌పేట: అంబర్‌పేట మున్సిపల్ గ్రౌండ్‌లో సీఎం కప్ చాంపియన్‌షిప్ పోటీలను బుధవారం కార్పొరేటర్ విజయకుమార్‌గౌడ్, తహసీల్దార్ వీరాబాయి, ఇన్‌స్పెక్టర్ అశోక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. ఈనెల 12న జింఖానా గ్రౌండ్‌లో అథ్లెటిక్స్ పోటీలు జరుగుతాయని ఆసక్తి కలవారు పాల్గొనవచ్చన్నారు. కబడ్డీ, ఖోఖో, ఫుట్‌బాల్, వాలీబాల్ క్రీడాకారులు, డిప్యూటీ డీఈవో విజయలక్ష్మి, కాంగ్రెస్ నేత శ్రీకాంత్‌గౌడ్ పాల్గొన్నారు.

ఆత్మస్థైర్యానికి కరాటే దోహదం



కరాటేలో మెడల్స్ సాధించిన విద్యార్థులతో చాంద్‌పాషా

ముషీరాబాద్: కరాటే ఆత్మస్థైర్యానికి దోహదపడుతుందని భోలక్‌పూర్ డివిజన్ బీఆర్‌ఎస్ ఉపాధ్యక్షుడు మహ్మద్ చాంద్‌పాషా అన్నారు. ఫస్ట్ మార్షల్ ఆర్ట్స్ ఓపెన్ చాంపియన్‌షిప్‌లో ఇందిరానగర్‌లోని మార్టినెంట్ హైస్కూల్ విద్యార్థులు సత్తాచాటారు. ఈ సందర్భంగా గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ సాధించిన విద్యార్థులను ఆయన అభినందిస్తూ సర్టిఫికెట్లు, మెమోంటోలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ సయ్యద్ జాఫర్, హెచ్‌ఎం సయ్యద్ ఇమ్రాన్, ఉపాధ్యాయులు పర్వీన్, గౌరీ, స్వర్ణలత, కరాటే మాస్టర్ షఫీ, ఆసీఫ్, నాయకులు అజిత్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు యూనిఫాంల పంపిణీ



అంగన్‌వాడీ చిన్నారులతో సూపర్‌వైజర్ బాల, టీచర్లు స్వప్న, శారద

కవాడిగూడ: రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల్లో చదువుకుంటున్న చిన్నారులకు ప్రత్యేక యూనిఫాంలు అందజేస్తోందని హిమాయత్‌నగర్ సెక్టార్ అంగన్‌వాడీ సూపర్‌వైజర్ బాల తెలిపారు. బుధవారం హిమాయత్‌నగర్ సెక్టార్‌లోని బండమైసమ్మ నగర్ కమ్యూనిటీ హాలులో కొనసాగుతున్న బండమైసమ్మ నగర్ సెంటర్ 2,3 బీమామైదాన్‌లోని అంగన్‌వాడీ సెంటర్‌లో చిన్నారులకు యూనిఫాంలు అందజేశారు. సెక్టార్ అంగన్‌వాడీ సూపర్‌వైజర్ బాల మాట్లాడుతూ.. తన పరిధిలో మొత్తం 20 అంగన్‌వాడీ సెంటర్లు ఉంటాయన్నారు. అందులో సొంత భవనాల్లో కొనసాగుతున్న అంగన్‌వాడీ సెంటర్లలో చదువుకునే చిన్నారులకు యూనిఫాంలు, టేబుల్స్, మ్యాప్‌లు, బుక్స్‌ను భద్రపరిచే ర్యాక్స్‌ను అందజేశామని తెలిపారు. మొదట సొంత భవనాలలో కొనసాగుతున్న అంగన్‌వాడీ కేంద్రాలకు అందజేసిన తరువాత మిగతా సెంటర్లకు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు స్వప్న, శారద, ఆయాలు మీనాక్షి, భువనేశ్వరి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మీడియా సిబ్బందిపై దాడికి ఓయూలో నిరసన

ఉస్మానియా యూనివర్సిటీ: సినీ నటుడు మోహన్‌బాబు మీడియా సిబ్బంది పై దాడికి ఓయూలో జర్నలిస్టులు, వివిధ విద్యార్థి సంఘాల నాయకులు నిరసన తెలిపారు. బుధవారం ఆర్ట్స్ కాలేజీ ఎదుట మోహన్‌బాబుకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ మీడియా సిబ్బందికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం మోహన్ బాబును పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని ఓయూ ఏసీపీ జగన్‌కు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో విక్రమ్‌గౌడ్, కిరణ్‌కుమార్, శ్రీకాంత్, నరసింహ రాజు, గణేష్, విశ్వంగౌడ్, తిరుమల్ రెడ్డి, కిరణ్‌గౌడ్, ఫణింద్రచారి, రాజు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

లగచర్ల బాధితులపై కేసులు ఎత్తేయాలి

లగచర్ల సంఘీభావ కమిటీ



సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన లగచర్ల సంఘీభావ సమావేశంలో మాట్లాడుతున్న బాధితులు

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: లగచర్ల బాధితులపై కేసులు ఎత్తివేసి బేషరతుగా వారిని విడుదల చేయాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. బుధవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో లగచర్ల బాధితుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సంఘీభావ వేదిక నాయకులు మోహన్ బైరాగి, డీకే వెంకటేశ్వర్లు, బక్క జడ్సన్, ఐఎఫ్‌టీయూ అధ్యక్షుడు కె. విశ్వనాథ్ మాట్లాడుతూ... లగచర్లలో అమాయకపు ప్రజలపై అక్రమంగా కేసులు నమోదు చేశారన్నారు. ప్రజల పోరాటం అనంతరం అక్కడ ఫార్మా కంపెనీలు నెలకొల్పబోమన్న ముఖ్యమంత్రి మల్టీపర్పస్ ఇండస్ట్రియల్ పార్కు నెలకొల్పుతామని అనడం ఏమిటని ప్రశ్నించారు. అలా అనడం మళ్లీ భూసేకరణకు నోటిఫికేషన్ జారీ చేయడమేనని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నేవీ రాడార్ ఇతనాల్ కంపెనీల పేరుతో ప్రజల నుంచి భూములను లాక్కొని వారిని నిర్వాసితులను చేయాలనే కుట్ర జరుగుతోందన్నారు. ప్రజా పాలన అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా నడుచుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఝాన్సీ, పీవోడబ్ల్యూ నాయకుడు సరళ, సామాజిక వేత్త సజయ, ఆవుల నాగరాజు, ఎస్ఎల్ పద్మ, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు అభినందనలు



విజేతలను అభినందిస్తున్న డైరెక్టర్ రూపారెడ్డి

అంబర్‌పేట: విద్యార్థులకు చదువులతో పాటు క్రీడల్లోనూ శిక్షణ ఇస్తున్నామని డైరెక్టర్ రూపారెడ్డి అన్నారు. బుధవారం డీడీకాలనీలోని బచ్‌పన్ ఇంటర్ స్కూల్ క్రీడాపోటీలు ఘనంగా జరిగాయి. ఈ పోటీల్లో గెలిచిన విద్యార్థులను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ సులక్షణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మోసం చేస్తున్న కాంగ్రెస్‌కు ప్రజలే బుద్ధి చెప్పాలి

చిలకలగూడ: ఆరు అబద్ధాలు, 66 మోసాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్సీ, బీజేపీ నాయకుడు రాంచందర్‌రావు పిలుపునిచ్చారు. సికింద్రాబాద్ మహంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి నేతృత్వంలో సీతాఫల్‌మండి అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు బహిరంగ సభ నిర్వహించారు. రాంచందర్ రావు మాట్లాడుతూ.. తెలంగాణ ఇచ్చింది సోనియాగాంధీ అని కాంగ్రెస్, తెచ్చింది కేసీఆర్ అని బీఆర్‌ఎస్ నాయకులు చెప్పుకుంటున్నారని అన్నారు. వాస్తవానికి తెలంగాణ బిల్లు ఆమోదం కోసం పార్లమెంట్‌లో కొట్లాడింది బీజేపీ నేత సుష్మాస్వరాజ్ అని అన్నారు. మార్పు కావాలంటే ఈమారు బీజేపీని గెలిపించాలన్నారు.

గీతా పారాయణం, సంకీర్తనా విభావరి



చిక్కడపల్లి: శ్రీ వేద భారతి కల్చరల్ సొసైటీ నిర్వహణలో చిక్కడపల్లిలోని ఆంజనేయస్వామి దేవాలయం సౌజన్యంతో బుధవారం గీతా జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన గీతా పారాయణం, సంకీర్తనా విభావరి ఆకట్టుకుంది. సంగీత కళారత్న శ్రీనివాస్‌యాదవ్ సంగీత నిర్వారణలో గీతా పారాయణం, సంకీర్తనా విభావరి వైభవంగా జరిగింది. దేవాలయంలో కార్యనిర్వహణ అధికారి మాచర్ల దేవనాథం, ప్రధాన అర్చకులు బుగ్గా లక్ష్మీపతిశర్మ, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఉద్యమంగా గ్రంథాలయాల పునరుద్ధరణ

రాష్ట్ర గ్రంథాలయం పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్



త్యాగరాయగానసభలో మాట్లాడుతున్న డాక్టర్ రియాజ్, కెశిరెడ్డి ఉపేందర్‌రెడ్డి, పద్మజ



పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న ఉపేందర్‌రెడ్డి

చిక్కడపల్లి: చదువుకునే వారి కోసం గ్రంథాలయాలు అందుబాటులో ఉండాలని అందుకు తగిన వసతులు కల్పించడంతో పాటు సిబ్బంది సహకారం కూడా అవసరమని రాష్ట్ర గ్రంథాలయం పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్ పేర్కొన్నారు. చిక్కడపల్లి శ్రీత్యాగరాయ గానసభలో బుధవారం గానసభ ప్రధాన వేదికలో హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ పరిషత్ చైర్మన్‌గా కెశిరెడ్డి ఉపేందర్‌రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు. తొలుతగా గ్రంథాలయంలో వెలసిన రేణుక ఆలయ నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా రియాజ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికార వికేంద్రీకరణకు ప్రాధాన్యం ఇస్తుందన్నారు. అలాగే అంకితభావంతో క్రమశిక్షణతో పని చేసేవారికి గుర్తింపు ఇస్తుందని చెప్పారు. ఉపేందర్‌రెడ్డి మంచి కార్యకర్త అని అందరూ కలసికట్టుగా గ్రంథాలయ పునరుద్ధరణకు ఉద్యమంగా చేపడతామని చెప్పారు.

- ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రంథాలయాల ఆధునీకరణ పనులు చేస్తామన్నారు. గ్రంథాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో చొరవ చూపుతామని తెలిపారు. సమన్వయంతో గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ నాయకురాలు ఉపేందర్‌రెడ్డి కుమార్తె శిల్పిరెడ్డి మాట్లాడుతూ.. తన తండ్రి విద్యకు ప్రాధాన్యం ఇస్తారన్నారు. జనగాం ప్రాంతం నుంచి వచ్చిన తాము హైదరాబాద్‌లో పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు.
- గ్రంథాలయ కార్యదర్శి పి.పద్మజ మాట్లాడుతూ.. నగర గ్రంథాలయ సంస్థకు 82 శాఖ గ్రంథాలయాలు ఉన్నాయని అన్నారు. ఉద్యోగులు సమయపాలన తెలుసుకొనే విధంగా యాప్ కూడా రూపొందించామని తెలిపారు. 33 గ్రంథాలయాలకు మరమ్మతులు, 13 భవంతులు నిర్మాణంలో ఉన్నాయని అని పేర్కొన్నారు.
- జనగాం కాంగ్రెస్ నేత శివరాజ్‌యాదవ్ మాట్లాడుతూ.. తమ జిల్లాకి చెందిన ఉపేందర్‌రెడ్డి చైర్మన్ కావడం జిల్లా ప్రజలకు గర్వంగా ఉందన్నారు. గ్రంథాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు అయోధ్య మాట్లాడుతూ.. గ్రంథాలయంలో ఖాళీగా వున్న పోస్టులకు నియామకాలు చేపట్టి పదోన్నతులు కల్పించాలన్నారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలన్నారు.
- ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ శ్రీలతశోభన్‌రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎం.అరవింద్‌కుమార్ యాదవ్, కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి సతీమణి సుభాషిని, గ్రంథాలయ ఉద్యోగల సంఘం ప్రధాన కార్యదర్శి బొల్లం మహేందర్, ఉపాధ్యక్షుడు వెంకటేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ పునఃప్రతిష్ఠాపనోత్సవం



పూజలో పాల్గొన్న కార్పొరేటర్ జి.రచనశ్రీ, బస్తీ కమిటీ నాయకులు

కవాడిగూడ: దోమలగూడ బండానగర్ నల్లపోచమ్మ దేవాలయంలో బుధవారం విగ్రహ పునఃప్రతిష్ఠాపనోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. బుధవారం తెల్లవారు జామునుంచే గణపతి హోమం, అర్చనలు, అభిషేకాలు నిర్వహించి అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. బండానగర్ నల్లపోచమ్మ ఆలయంలో విగ్రహ పునఃప్రతిష్ఠానను స్థానికులు ఈశ్వరీబాయి, నకత్ శివాజీ, అనిల్, కుటుంబ సభ్యుల సహకారంతో చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు సాత్విక్ శర్మ, కార్పొరేటర్ జి.రచనశ్రీ, చిత్రకుమార్‌గౌడ్, జి.వెంకటేష్, ఎంసీ మహేందర్‌బాబు, ఎ.ప్రభాకర్ గంగపుత్ర, మురారిశెట్టి, కేశవరాజు, శివరాజ్ పాల్గొన్నారు.

జీవిత పాఠాన్ని నేర్పేది భగవద్గీత

వనపర్తి జిల్లా అదనపు ఎస్పీ తేజావత్ రాందాస్‌నాయక్



సత్యనారాయణస్వామిని సన్మానిస్తున్న అదనపు ఎస్పీ రాందాస్ నాయక్

చిక్కడపల్లి: జీవిత పాఠాన్ని నేర్పేది భగవద్గీత అని వనపర్తి జిల్లా అదనపు ఎస్పీ తేజావత్ రాందాస్ నాయక్ అన్నారు. బుధవారం రాత్రి నక్క వెంకమ్మ యాదవ్, నక్కయాదగిరి స్వామి ఎడ్యుకేషన్ స్పోర్ట్స్ ఫౌండేషన్, గీతా పౌండేషన్ ఆధ్వర్యంలో త్యాగరాయ గానసభలో నిర్వహించిన గీతా జయంతి కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. ఈ సందర్భంగా జి.సత్యనారాయణ స్వామికి భగవద్గీత పురస్కారాన్ని ప్రదానం చేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు గంటా మనోహర్ రెడ్డి, చంద్రప్రకాష్‌రెడ్డి, సరోజినీ దేవి, రాధాకుసుమ, దామోదర్‌రావు, యోగేష్, ప్రభు, బడేసాబ్, శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

'ఎదురుచూపులు' కవితా సంకలనం ఆవిష్కరణ

చిక్కడపల్లి: కొసరాజు ఆర్తి, జాహ్నవి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొసరాజు ఆర్తి జయంతి కార్యక్రమాన్ని బుధవారం రాత్రి త్యాగరాయ గానసభలోని కళా మారుతీ కళా వేదికలో నిర్వహించారు. ఈ సందర్భంగా కొసరాజు సామ్రాజ్యం సంపాదకత్వంలో ప్రచురించిన ఎదురుచూపులు కవితా సంకలనాన్ని ప్రముఖ సాహితీవేత్త ఓలేటి పార్వతీశం ముఖ్యతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు బైసా దేవదాసు, జి.వెంకట్‌రెడ్డి, పొత్తూరి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

